www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 3 నవంబర్ 2023

5

పశ్చిమ గోదావరి

బాణసంచా దుకాణం ప్రారంభం

ప్రజాశక్తి - కాళ్ల

దీపావళి సందర్భంగా తక్కువ ధరకు లభించే నాణ్యమైన ముందుగుండు సామగ్రిని ప్రజలు వినియోగించుకోవాలని శాసన మండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు అన్నారు. పెదఅమిరంలో డిసిఎంఎస్ ద్వారా ఏర్పాటు చేసిన బాణసంచ దుకాణాన్ని శాసనమండలి ఛైర్మన్ మోషేన్ రాజు గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిసిబి ఛైర్మన్ పివిఎల్ నరసింహరాజు, డిసిఎంఎస్ ఛైర్మన్ వేండ్ర వెంకటస్వామి పాల్గొన్నారు.

బాణసంచా దుకాణాన్ని ప్రారంభిస్తున్న కొయ్యే మోషేనురాజు

ఎంపిటిసిలకు జీతాల్లేవ్..!

- పదవి చేపట్టిన రెండేళ్లవుతున్నా అందని వేతనాలు
- రూ.మూడు వేలు కూడా ఇవ్వలేని దుస్థితిలో ప్రభుత్వం
- ఇదేం దారుణమంటున్న ఎంపిటిసిలు
- పలుచోట్ల బిల్లులు పెట్టినట్లు చెబుతున్నా అందని పరిస్థితి
- ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 870 మంది ఎంపిటిసిలు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

స్థానిక ప్రజాప్రతినిధులైన ఎంపిటిసిలకు గెలిచిన తర్వాత ఇప్పటివరకూ జీతాలివ్వని పరిస్థితి నెలకొంది. దీంతో అసలు ఎంపిటిసిలకు జీతాలిస్తారా?లేదా? అన్న అనుమానం నెలకొంది. పలుమండలాల్లో బిల్లులు పెట్టినట్లు చెబుతున్నా జీతాలు మాత్రం అందడం లేదు. ఉమ్మడి జిల్లాలో 48 మండలాలుండగా 870 మంది వరకూ ఎంపిటిసిలున్నారు. వీరంతా ఎంతో ఖర్చుపెట్టి ఎన్నికల్లో గెలిచారు. ఎంపిటిసిలకు గ్రామాల్లో సరైన ప్రాధాన్యత లేకుండాపోయింది. ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఎంపిటిసిల పరిస్థితి అయితే వేరేచెప్పనక్కర్లేదు. కనీసం వేతనాలు కూడా ఇవ్వడం లేదు. ఎంపిటిసిలకు నెలకు రూ.మూడు వేలు గౌరవ వేతనాన్ని ప్రభుత్వం నిర్ణయించింది. ఎంపిటిసిలు పదవీబాధ్యతలు చేపట్టి రెండేళ్లు గడిచిపోయింది. ఇప్పటి వరకూ జీతాల ఊసే లేదు. దాదాపు ఒక్కో ఎంపిటిసికి వేతనం కింద రూ.70వేలకు పైగా అందాల్సి ఉంది. ప్రజాప్రతినిధులు నిత్యం అనేకవిధాలుగా ఖర్చులు ఉంటాయి. పెండింగ్ జీతం ఇస్తే ఏదో ఒక ఖర్చుకు వస్తుందన్న భావన ఎంపిటిసిల్లో వ్యక్తమవుతోంది. ఎపిజిల్లీతోపాటు, ఎస్‌సి, బిసి సామాజిక తరగతికి చెందిన పలువురు ఎంపిటిసిల్లో రోజువారీ పనిచేసుకుని జీవించేవారు సైతం ఉన్నారు. ప్రజాప్రతినిధిగా ఎంపికైన తర్వాత గ్రామాల్లో తిరగడం వంటి అనేక పనులు ఉండటంతో ఖర్చులు తప్పవు. ప్రభుత్వం నుంచి వేతనాల రూపంలో రావాల్సిన సొమ్ములు రాకపోవడంతో చాలామంది ఎంపిటిసిలు ఇబ్బందులు పడుతున్నారు. ఎంపిటిసిల్లో వేతనాల గురించి పట్టించుకునేవారు ఎవరున్నారంటూ చర్చ నడుస్తోంది. ఎంపిటిసిలంతా ధనవంతులు కాదని, రిజర్వేషన్ సీట్లలో రోజువారీ పనిచేసుకునే నాయకులు సైతం ఉన్న పరిస్థితి నెలకొంది. ఎంపిటిసిల జీతాల గురించి ఏ ఒక్కరూ మాట్లాడటం లేదు. ఎంపిటిసిలకు, జడ్‌పిటిసిలకు ప్రతినెలా ప్రభుత్వం జీతాలు ఇచ్చేస్తోంది. మరి స్థానిక ప్రజాప్రతినిధులకు మాత్రం ఏళ్లతరబడి జీతాలివ్వడం లేదు. పంచాయతీ సర్పంచులు ఎన్నికై రెండున్నరేళ్లు దాటిపోగా తొమ్మిది నెలల వేతనంగా ఏలూరు జిల్లాలో దాదాపు రూ.1.50 కోట్లను రెండురోజుల క్రితం ప్రభుత్వం విడుదల చేసింది. ఎంపిటిసిలకు మాత్రం అదికూడా లేకుండా పోయింది. గ్రామాల అభివృద్ధిలో స్థానిక ప్రజాప్రతినిధులదే కీలకపాత్ర. ఎంఎల్‌ఎలకు, ఎంపిలకు రూ.లక్షల్లో జీతాలు, అలవెన్సులు ఇస్తున్న ప్రభుత్వం స్థానిక ప్రజాప్రతినిధులైన సర్పంచులకు, ఎంపిటిసిలకు మాత్రం రూ.మూడువేలు వేతనం మాత్రమే ఇస్తోంది. ఆ సొమ్ము కూడా సకాలంలో ఇవ్వని పరిస్థితి నెలకొంది. ప్రజలకు నిత్యం దగ్గరగా సర్పంచులు, ఎంపిటిసిలే ఉంటారు. అలాంటి ప్రజాప్రతినిధుల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. పలు చోట్ల ఎంపిటిసిలకు కొన్నినెలల వేతన సొమ్ము జమైనట్లు చెబుతున్నా స్పష్టత లేకుండా పోయింది. ఎంపిటిసిల జీతాలు పెండింగ్‌కు సంబంధించి ప్రజాప్రతినిధుల్లో హాట్‌టాపిక్‌గా మారింది. ఇప్పటికే వాలంటీర్, సచివాలయ వ్యవస్థను తెచ్చి స్థానిక ప్రజాప్రతినిధులైన సర్పంచి, ఎంపిటిసిలను ప్రభుత్వం ఉత్సవ విగ్రహాలుగా మార్చేసింది. ప్రభుత్వ పథకాలన్నీ ప్రజాప్రతినిధులతో సంబంధం లేకుండానే జరిగిపోతున్నాయి. పంచాయతీలకు వచ్చే ఆర్థికసంఘం నిధులను సైతం కరెంటు బిల్లుల పేరుతో ప్రభుత్వం లాగేసుకుంటుంది. దీంతో గ్రామాల్లో అభివృద్ధి లేకుండాపోయింది. స్థానిక ప్రజాప్రతినిధులకు ఇవ్వాల్సిన జీతాల విషయంలోనూ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు విమర్శలకు తావిస్తోంది. ఎంపిటిసిలకు పెండింగ్ జీతాలు జమచేయాలని ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.

బాలల్లో నైతిక విలువలు పెంపొందించాలి : కలెక్టర్

బాలోత్సవం వేడుకల బ్రోచర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - భీమవరం

బాలల్లో సృజనాత్మకత, నైతిక విలువలు పెంపొందించాలని, పోటీతత్వం నేర్పాలని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తమ పిల్లలకు ఈ విషయాల్లో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బాలోత్సవ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో జరిగే భీమవరం బాలోత్సవం వేడుకల బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రఖ్యాత చిత్రకారుడు అడవి బాపిరాజు స్మారక చిత్రలేఖన పోటీల నిర్వహించడం అభినందనీయమన్నారు. నిర్వాహక కమిటీ సభ్యులు చెరుకువాడ రంగసాయి, ఇందుకూరి ప్రసాదరాజు, కంతేటి వెంకటరాజు, వెంకటపతిరాజు మాట్లాడుతూ ఈ నెల 5వ తేదీ మధ్యాహ్నం రెండు గంటల నుంచి భీమవరం చింతలపాటి బాపిరాజు హైస్కూల్లో బాలోత్సవం పిల్లల సంబరాల పేరిట అడవి బాపిరాజు స్మారక చిత్రలేఖన పోటీలు నిర్వహించనున్నామని, 3 విభాగాల్లో పోటీలు జరుగుతాయని తెలిపారు. సబ్ జూనియర్స్ (ప్రకృతి దృశ్యం), జూనియర్స్, సీనియర్స్ (పర్యావరణ పరిరక్షణకై మన బాధ్యత) విభాగాల్లో పోటీలు జరుగుతాయని, ఒకటి నుంచి పదో తరగతి విద్యార్థులందరూ పాల్గొనాలని తెలిపారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేస్తామని తెలిపారు.

బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రశాంతి

భూ యాజమాన్య హక్కుల ప్రక్రియను పూర్తిచేయాలి

జిల్లా జాయింట్ కలెక్టర్ రామ్ సుందర్ రెడ్డి

ప్రజాశక్తి - భీమవరం

భూ యాజమాన్య హక్కులను లబ్ధిదారులకు కల్పించే ప్రక్రియను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లో జిల్లా జాయింట్ కలెక్టర్ రామ్ సుందర్ రెడ్డి, ఎస్‌సి కార్పొరేషన్, ఆప్కాస్, గోదావరి లంక భూములపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. వీటికి సంబంధించిన భూముల దస్త్రాలను జెసి పరిశీలించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు 20 సంవత్సరాల పైబడి అసైన్డ్ భూములు కలిగి ఉన్న రైతులను గుర్తించి వారికి యాజమాన్య హక్కులను కల్పించడం జరుగుతుందన్నారు. ఆకివీడు మండలం ఎస్‌సి కార్పొరేషన్ భూములు 33 మందికి 22(ఎ) నుంచి తొలగించినట్లయితే వారికి పూర్తి భూహక్కు కలుగుతుందని, ఈ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. యలమంచిలి, ఆచంట, పెనుగొండ మండలాల గోదావరి లంక భూములకు సంబంధించి 818 ఎకరాలు 'సి' క్లాస్ నుంచి 'బి' క్లాసుకు మార్పు 1,174 మందికి పట్టాలు మంజూరు చేయడానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ట్రెయినీ డిప్యూటీ కలెక్టర్ కాజా సంగీత్ మాధుర్, ఎస్‌సి కార్పొరేషన్ ఇడి ఆర్.కుముదిని సింగ్, ఆకివీడు తహశీల్దార్ ఎన్.భారతి విజయ లక్ష్మి పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న జెసి రామ్ సుందర్ రెడ్డి

బిజెపి మోసాన్ని ప్రజలు తిప్పికొట్టాలి

జిల్లా కార్యదర్శి బి.బలరాం

ప్రజాశక్తి - భీమవరం

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి రాష్ట్రాన్ని, దేశ ప్రజలను చేస్తున్న మోసాన్ని ప్రజలు తిప్పికొట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం పిలుపునిచ్చారు. గురువారం స్థానిక సుందరయ్య భవనంలో సిపిఎం ప్రజా రక్షణ భేరి వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం మాట్లాడుతూ ఈ నెల 15వ తేదీన విజయవాడలో పెద్ద ఎత్తున బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరించకుండా ప్రజలపై నిరంతరం భారాలు వేస్తోందని విమర్శించారు. ప్రజల మధ్య మత వైషమ్యాలు, మత చిచ్చులు పెడుతున్నారని విమర్శించారు. రాష్ట్రానికి తొమ్మిదేళ్ల గా తీరని అన్యాయం చేస్తోందన్నారు. రైల్వేజోన్, ప్రత్యేక హోదా, నిధులు, పోలవరం పూర్తికి నిధులు ఇవ్వకుండా అన్యాయం చేస్తూ పోలవరం నిర్వాసితులను గాలికొదిలేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు అప్పులను మాఫీ చేయలేని బిజెపి ప్రభుత్వం దేశంలో బడా కార్పొరేట్ల మాత్రం అప్పులు మాఫీ చేయడం దారుణమన్నారు. దేశంలో ఇప్పటికే నిరుద్యోగం బాగా పెరిగిందని, అందుకు మోడీ సిగ్గుపడాలని తెలిపారు. అవినీతి బిజెపిని గద్దె దించాలన్నారు. ప్రశ్నిస్తున్న ప్రతిపక్షాలు, ప్రజలు, ప్రజా సంఘాలపై నిర్బంధాలు ప్రయోగిస్తోందని తెలిపారు. బిజెపి, వైసిపి ప్రభుత్వాల నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ప్రజలందరూ పోరాడాలని కోరారు. రాష్ట్రంలో ప్రత్యామ్నాయం కోసం ఈ నెల 15వ తేదీన విజయవాడలో జరగనున్న ప్రజా ప్రదర్శన, ర్యాలీ, బహిరంగ సభను జయప్రదం చేయాలని, ప్రజలందరూ హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జెఎన్‌వి.గోపాలన్, బి.వాసుదేవరావు, డి.కళ్యాణి, పి.వి.ప్రతాప్, జిల్లా కమిటీ సభ్యులు కె.రాజా రామ్మోహన్ రాయ్, ఎ.అజయకుమారి పాల్గొన్నారు.

ఆచంట : ఈ నెల 15న విజయవాడలో జరిగే ప్రజా రక్షణ భేరి యాత్రకు పెద్ద ఎత్తున ప్రజలంతా తరలిరావాలని సిపిఎం మండల కమిటీ సభ్యులు వద్దిపర్తి అంజిబాబు పిలుపునిచ్చారు. సిపిఎం ప్రజా రక్షణ భేరి యాత్రను జయప్రదం చేయాలని కోరుతూ గురువారం వల్లూరులో సిపిఎం ఆధ్వర్యంలో కర పత్రాలను పంపిణీ చేశారు. అంజిబాబు మాట్లాడుతూ ఈ నెల 8వ తేదీన ఉదయం 10 గంటలకు మార్టేరు సెంటర్లో రాష్ట్ర జాతా ప్రవేశిస్తుందని, ఈ జాతాలో మండలంలోని సిపిఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు తలుపూరి బుల్లబ్బాయి, బొర్రా ధర్మారావు, సుబ్బారావు, తిరుపతిరావు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

తణుకు రూరల్ : బిజెపి ఐక్యంగా ఉన్న ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతోందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి.వి.ప్రతాప్ అన్నారు. గురువారం పార్టీ సభ్యులు సానుభూతిపరుల జనరల్ బాడీ సమావేశం వేల్పూరులో ప్రజాసంఘాల భవనంలో వాసా వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ప్రతాప్ మాట్లాడారు. బిజెపి విశాల ఐక్యతను తిగ నమ్మదానికి పూనుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. సిపిఎం గ్రామ కార్యదర్శి బళ్ల చిన వీరభద్రరావు మాట్లాడారు. ఈ నెల 15వ తేదీన విజయవాడలో సిపిఎం తలపెట్టిన బహిరంగ సభ విజయవంతం చేయాలన్నారు. అనంతరం సిపిఎం ప్రజా ప్రణాళిక కరపత్రాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ కార్యదర్శి బళ్ల చిన వీరభద్రరావు, వాసా వెంకటేశ్వరరావు, విశ్వనాథం సుబ్బారావు, కరేళ్ల అర్జున్ పాల్గొన్నారు.

భీమవరం: ప్రజా రక్షణ భేరి గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న సిపిఎం నేతలు

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న రైతు, కార్మిక సంఘం నేతలు

బిజెపి విధానాలను తిప్పికొట్టాలి

మహాధర్నా సన్నాహక జిల్లా సదస్సు పిలుపు

వ్యవసాయం పట్ల ప్రభుత్వాల నిర్లక్ష్యం : రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కేశవరావు

ప్రజాశక్తి - భీమవరం

బిజెపి ప్రభుత్వం వ్యవసాయాన్ని కార్పొరేట్లకు ధారాదత్తం చేస్తోందని, బిజెపి అవలంబిస్తున్న విధానాలను తిప్పికొట్టాల్సిన సమయం ఆసన్నమైందని, మోడీ ప్రభుత్వ రైతాంగ, కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా చేపట్టనున్న విజయవాడ మహాధర్నా సన్నాహక జిల్లా సదస్సు పిలుపునిచ్చింది. బిజెపి, వైసిపిలకు రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పి, గద్దె దింపి ఇంటికి సాగనంపాలని సదస్సు కోరింది. ఈ ప్రభుత్వాలు వ్యవసాయం, రైతుల పట్ల అవలంబిస్తున్న విధానాలను ఎండ గట్టి, ఈ నెల 27, 28 తేదీల్లో విజయవాడలో నిర్వహించబోయే మహాధర్నాకు ప్రజలను సమాయత్తం చేయాలని సదస్సు పిలుపునిచ్చింది. స్థానిక ఆనంద ఫంక్షన్ హాల్‌లో సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కమిటీ, కేంద్ర కార్మిక సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా చేపట్టిన విజయవాడ మహా ధర్నా సన్నాహక జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ ఆకుల హరేరామ్ అధ్యక్షత వహించి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయాన్ని, రైతులను పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఈ నేపథ్యంలో రైతాంగ సమస్యలపై ఉమ్మడి కార్యాచరణ చేయడం జరిగిందని, దీనిలో అంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ముఖ్యఅతిథి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.కేశవరావు మాట్లాడుతూ ఢిల్లీలో రైతులు ఏడాది పాటు ఉద్యమం చేసిన నేపథ్యంలో మోడీ ఇచ్చిన హామీలను ఏ ఒక్కటీ అమలు చేయలేదన్నారు. ఢిల్లీలో ఒక ప్రభుత్వ సంస్థ ఉందని, దీన్ని బహుళ జాతి కంపెనీకి బిజెపి అప్పగిస్తోందని తెలిపారు. వ్యవసాయం అనుబంధంగా ఉన్న పాడి, కోడి పరిశ్రమలను అగ్ర దేశాలకు అప్పగిస్తోందన్నారు. పరిశ్రమలు, వాడరేవులు ఎయిర్‌పోర్టులు, రైల్వే వంటివి అన్నీ కార్పొరేట్లకు అప్పగించడం దుర్మార్గమన్నారు. ఈ నేపథ్యంలో రెండో దశ పోరాటానికి సంయుక్త కిసాన్ ప్రణాళిక రూపొందించిందన్నారు. తొలిసారిగా కార్మిక వర్గం రైతాంగం కలిసి ఉద్యమిస్తున్నాయని, దీనికి ఎంతో ప్రాధాన్యత ఉందని తెలిపారు. రాష్ట్ర రాజధానిలో ధర్నాలు నిర్వహించనున్నామని తెలిపారు. ప్రజల దగ్గరకి వెళ్లి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలను చెప్పాలన్నారు. కరపత్రాలు పంచితే, ఉమ్మడి గ్రామసభలు నిర్వహించాలన్నారు. రైతు సంఘం ఉపాధ్యక్షులు చింతకాయల బాబూరావు మాట్లాడారు.

అనంతరం కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న మోడీ ప్రభుత్వంపై ముద్రిస్తున్న పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సదస్సులో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి.బలరాం, అగ్రగామి కిసాన్ రాష్ట్ర నాయకులు కాళ్ల కృష్ణమూర్తి, సిఐటియు జిల్లా అధ్యక్షులు జెఎన్‌వి.గోపాలన్, రైతు కార్మిక నాయకులు జుత్తిగ నరసింహమూర్తి, బి.వాసుదేవరావు, దండు శ్రీనివాసరాజు, మామిడి శెట్టి రామాంజనేయులు రైతులు పాల్గొన్నారు.

రైతుల అప్పులు రద్దు చేయాలి..

దేగా ప్రభాకరరావు, జిల్లా రైతు నాయకులు

వ్యవసాయాన్ని, రైతులను రక్షిస్తానని చెప్పి మోడీ భక్షిస్తున్నారు. ఆత్మహత్యలు చేసుకునే విధంగా తయారుచేస్తున్నారు. రూ.12 లక్షల కోట్లు కార్పొరేట్లకు ఇచ్చారు. 60 శాతం మంది ఉన్న రైతుల అప్పులు ఎందుకు రద్దు చేయరు. ప్రతి రైతుకూ సగటున రూ.రెండు లక్షల అప్పు ఉంది. దీన్ని వెంటనే రద్దు చేయాలి. రైతులు, కార్మిక వర్గం ఏకతాటిపైకి వచ్చి ఉద్యమించాలి.

రైతుల సమస్యలు పట్టవు..

మెంటే పార్థసారథి, తెలుగు రైతు సంఘం రాష్ట్ర నాయకులు

వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతుల సమస్యలు గాలికొదిలేసింది. సమస్యల పట్ల పట్టీపట్టనట్లు వ్యవహరిస్తోంది. కనీసం మురుగు కాలువల్లో పూడిక తీత పనులు చేయలేదు. డెల్టాతో పాటు కృష్ణా డెల్టా ప్రాంతాల్లో కూడా సాగునీరు సమస్య తీవ్రంగా ఉంది. పంట పొలాలు నెరలు తీసి దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపిస్తోంది. పోలవరం ప్రాజెక్టు గత ప్రభుత్వం 70 శాతం పూర్తి చేస్తే వైసిపి ప్రభుత్వం ఈ నాలుగేళ్లలో కాలయాపన చేసి రైతులు నట్టేట ముంచింది. రైతులంతా సమస్యలపై పోరాడాలి.

ప్రాధాన్యత ఉన్న ఉద్యమం..

ఝాన్సీ, రైతు కూలీ సంఘం నాయకురాలు

కార్మికులు రైతాంగం కలిసి పోరాడుతున్న ఉద్యమానికి ఎంతో ప్రాధాన్యత ఉంది. దీనికి గ్రామీణ ప్రాంతాలలో వారంతా కలిసి రావాలి. గవర్నర్ బంగ్లా ముందు లక్షల మందితో ధర్నా చేపట్టి నిరసన తెలపాలి. ఇప్పటి ప్రభుత్వాలకు బుద్ధి వస్తుంది. గతంలో, ఇటీవల జరిగిన రైల్వే ప్రమాదాలు మానవ తప్పిదం కాదు. ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఈ ఘటనలు అద్దం పడుతున్నాయి. ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరు దుర్మార్గం.

రాష్ట్రాన్ని వైసిపి పట్టి పీడిస్తోంది ..

జములయ్య, కౌలు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

గతంతో పోలిస్తే డెల్టా ప్రాంతంలో రైతుల ఆత్మహత్యలు పెరిగాయి. వ్యవసాయం సంక్షోభంలో కూరుకుపోయింది. ప్రతి రైతుకూ రూ.2.40 లక్షల అప్పు ఉంది. రైతుల ఆత్మహత్యల్లో దేశం మూడో స్థానంలో ఉంది. కౌలు రైతుల ఆత్మహత్యల్లో రెండవ స్థానంలో ఉంది. సాగునీటి ప్రాజెక్టులకు రూ.62 వేల కోట్లు కేటాయిస్తే కేవలం 32 వేల కోట్లు విలువైన పనులు మాత్రమే జరిగాయి. 448 కరువు మండలాల్లో కరువు ఉంది. అంతా కలిసొచ్చి రాబోయే ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు బుద్ధి చెప్పి ఇంటికి సాగనంపాలి.

సహకార సంఘాల నిర్వీర్యానికి కుట్ర ..

కె.రాజా రామ్మోహన్ రాయ్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి

స్వాతంత్ర్యం తర్వాత ఈ స్థాయిలో ఢిల్లీ రైతాంగ ఉద్యమం జరిగింది. రైతులు వెన్ను చూపకుండా నల్లచట్టాల రద్దుకు ప్రాణాలకు తెగించి ఉద్యమం చేపట్టారు. అప్పట్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. దీనిపై కార్మికులు, కర్షకులు చేపట్టిన ఐక్య ఉద్యమాల్లో అంతా భాగస్వాములు కావాలి. సహకార పరపతి సంఘాల నిర్వీర్యానికి ప్రభుత్వం కుట్రలు పన్నుతున్నాయి. సహకార చట్టాన్ని తీసుకురావడానికి ప్రయత్నాలు సాగిస్తున్నారు. వ్యవసాయాన్ని నాశనం చేసింది. మోడీని గద్దె దింపేందుకు చేపట్టిన విజయవాడ మహా ధర్నాకు సిఐటియు ముఖ్య పాత్ర పోషిస్తుంది.

క్షేత్రస్థాయి పరిశోధనలతో ఆక్వాకల్చర్ అభివృద్ధి

ప్రజాశక్తి - కాళ్ల

క్షేత్ర పరిశోధనలతో ఆక్వాకల్చర్ మరింత అభివృద్ధి చెందుతుందని పద్మశ్రీ అవార్డు గ్రహీత, వేదల శాస్త్రవేత్త మోదడుగు విజయ్ గుప్తా అన్నారు. గురువారం పెదఅమిరంలో రాధాకృష్ణ కన్వెన్షన్ హాల్‌లో ఈ నెల 2, 3, 4 తేదీల్లో ఆక్వా ఎక్స్ ఇండియా ప్రదర్శనను కైకలూరు ఎంఎల్‌ఎ దూలం నాగేశ్వరరావు, శాసన మండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ ప్రదర్శనకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన శాస్త్రవేత్త విజయ్ గుప్తా మాట్లాడుతూ చేపల పెంపకానికి తక్కువ ఖర్చుతో ఆదాయం వచ్చే మార్గాలను సూచిస్తూ అందించడం, మానవాళి భవిష్యత్తు ఆహార సంక్షోభాన్ని పరిష్కరించడంలో కీలకమన్నారు. కైకలూరు ఎంఎల్‌ఎ డి.నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతు కళ్లల్లో ఆనందం ఉండాలంటే నాణ్యమైన సీడ్, ఫీడ్ ఉపయోగించాలన్నారు. ప్రస్తుతం ఆక్వా రంగం ఒడిదుడుకులతో సాగుతోందన్నారు. క్షేత్ర స్థాయి పరిశీలన చేపట్టాలన్నారు. సముద్రతీరంలో రొయ్య సాగు చేపట్టి గణనీయమైన ఎగుమతుల్లో రాష్ట్రం దేశంలోనే ప్రధాన భాగంగా ఉందన్నారు. ఉండి ఎంఎల్‌ఎ మంతెన రామరాజు మాట్లాడుతూ ఆక్వా సాగులో ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించి దిగుబడి పెంచేందుకు అనుసరించాల్సిన ఆధునిక విధానాలపై ఆక్వా అంతర్జాతీయ ప్రదర్శన ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఎంఎల్‌సి జయ మంగళ వెంకటరమణ మాట్లాడుతూ రైతులకు సాంకేతిక పరిజ్ఞానం, యాంత్రికరణకు సంబంధించిన పరికరాలు ఒక చోట ప్రదర్శనగా ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ పాతపాటి వెంకట శ్రీనివాసరాజు మాట్లాడుతూ ఆక్వా రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిబి ఛైర్మన్ పివిఎల్ నరసింహరాజు, సదస్సు ఆర్గనైజర్ దంతులూరి వేణు, సికెఎస్ మూర్తి, పెనుమత్స విశ్వనాధరాజు, కాలవ వెంకట్రావు, స్టాల్స్ నిర్వాహకులు పాల్గొన్నారు.

ఆక్వాఎక్స్ ఇండియా ప్రదర్శనను ప్రారంభిస్తున్న కైకలూరు ఎంఎల్‌ఎ నాగేశ్వరరావు

ఆక్వా ఎక్స్ ఇండియా ప్రదర్శనకు విచ్చేసిన విచ్చేసిన ప్రముఖులు

జిల్లాలో పలుచోట్ల భారీ వర్షం

ప్రజాశక్తి - పాలకొల్లు

పాలకొల్లులో గురువారం మధ్యాహ్నం భారీ వర్షం పడింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. భీమవరం - పాలకొల్లు రహదారిలో పిపి రోడ్డుపై వాహనదారులు తీవ్ర ఇక్కట్లు పడ్డారు. వివాహ, గృహ ప్రవేశాలు జరుగుతున్న నేపథ్యంలో వందలాది తడిసి భోజనాలకు ఇబ్బందులు పడ్డారు.

మొగల్తూరు : మండలంలో గురువారం మధ్యాహ్నం భారీ వర్షం పడింది. డ్రెయినేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడంతో రహదారులపై వర్షపు నీరు నిలిచిపోయింది. ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.

పాలకొల్లు : రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు

ఆర్‌టిసి డిపో మేనేజర్‌పై దాడి

ప్రజాశక్తి - తణుకు

తణుకు ఎపిఎస్ ఆర్‌టిసి డిపో మేనేజర్‌పై గురువారం దాడి జరిగింది. డిపోలో పనిచేస్తున్న డ్రైవర్ నాగరాజు మేనేజర్ గిరిధర్‌కుమార్‌పై కత్తితో దాడి చేసి గాయపరిచారు. గాయపడిన గిరిధర్ కుమార్‌ను తణుకులోని ఓ ప్రయివేట్ ఆసుపత్రికి తరలించారు. డ్యూటీ విషయంలో ఇరువురి మధ్య జరిగిన వాదోపవాదాలు నేపథ్యంలోనే ఈ దాడి జరిగినట్లుగా తోటి సిబ్బంది చెబుతున్నారు.

లింగ నిర్ధారణ చేస్తే చర్యలు

ప్రజాశక్తి - భీమవరం

లింగ నిర్ధారణ పరీక్షలు చేసే ల్యాబ్‌లు, ఆసుపత్రులపై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి హెచ్చరించారు. స్థానిక కలెక్టరేట్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన పిసి పిఎన్‌డిటి చట్టం అమలుపై గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్టరీత్యా నేరమని, ఇటువంటి చర్యలకు పాల్పడినవారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతిఒక్కరూ లింగ నిర్ధారణ పరీక్ష నిషేధిత చట్టం గురించి తెలుసుకుని అవగాహన చేసుకోవాలన్నారు. ప్రతి ఆడబిడ్డ జన్మించడానికి, ఎదగడానికి, చదవడానికి సమాజంలో ఉన్న ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. ఐఎంఎ, పోలీస్ టీంగా ఏర్పడి డెకాయ్ ఆపరేషన్‌లను నిర్వహించాలని ఆదేశించారు. ప్రతిఒక్కరూ సమాజంలో బాధ్యతగా మెలగాలని, లింగ నిర్ధారణ పరీక్షలు జరుగుతున్నట్లు వారి దృష్టికి వస్తే వెంటనే ఫిర్యాదు చేయాలని తెలిపారు. జిల్లాలో మొత్తం 120 అల్ట్రా స్కానింగ్ సెంటర్లు పనిచేస్తున్నాయని, వాటిలో ప్రభుత్వాసుపత్రిలో 15, ప్రయివేట్ ఆసుపత్రిలో 105 ఉన్నాయన్నారు. కొత్తగా అల్ట్రా స్కానింగ్ సెంటర్ ఏర్పాటుకు దరఖాస్తు చేసుకున్న ల్యాబ్‌లు, హాస్పిటల్‌ను పక్కాగా తనిఖీ చేయాలని, నిబంధనలను అతిక్రమిస్తే తీసుకునే చర్యలపై ముందుగానే తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అడిషనల్ ఎస్‌పి ఎవి.సుబ్బరాజు, డిఎంహెచ్‌ఒ డాక్టర్ డి.మహేశ్వరరావు, అడిషనల్ డిఎంహెచ్‌ఒ డాక్టర్ బి.భానునాయక్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ దేవ సుధాలక్ష్మి, ఆరోగ్యశ్రీ జిల్లా కో-ఆర్డినేటర్ డాక్టర్ కీర్తి, ఐఆర్‌సిఎస్ ఛైర్మన్ డాక్టర్ ఎంఎస్‌విఎస్.బద్రిరాజు, మెడికల్ ఎక్స్‌పర్ట్స్ గైనకాలజిస్ట్ డాక్టర్ ఎం.సుబ్బలక్ష్మి, న్యాయ సలహాదారు అడ్వకేట్ వి.సత్యరవి, ప్రీడియట్రీషియన్ డాక్టర్ కె.ప్రవీణ్‌కుమార్, కమిటీ సభ్యులు యువి.రమణరాజు, ఐఎంఎ సభ్యులు డాక్టర్ శంకర్ కుమార్, డాక్టర్ జి.బాలకృష్ణ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి - పెనుగొండ

అధికారులు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎంఎల్‌సి వంకా రవీంద్ర అన్నారు. పెనుగొండ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి రవీంద్ర మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయాలని సర్పంచులకు, ఎంపిటిసి సభ్యులకు సూచించారు. ఈ సమావేశంలో మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎస్‌ఐ సాయిబాబాకు ఉత్తమ సేవా పతకం

ప్రజాశక్తి - పాలకోడేరు

పాలకోడేరు పోలీస్ స్టేషన్‌లో ఎఎస్‌ఐగా పనిచేస్తున్న జల్లూరు వెంకటసత్యసాయిబాబాకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ సేవా పతకం అవార్డు ప్రకటించింది. ఈ మేరకు ఆయనకు జనవరి 26వ తేదీ గణతంత్ర దినోత్సవం రోజున ఈ పతకాన్ని ప్రదానం చేస్తారు. ఆయన 1987లో కానిస్టేబుల్‌గా ఉద్యోగంలో ప్రవేశించి, అడ్డతీగల, ఏలూరు, భీమవరం వన్‌టౌన్, గోపాలపురం, జంగారెడ్డిగూడెం, భీమవరం టూ టౌన్, నిడమర్రు, అత్తిలి ప్రాంతాల్లో సమర్థవంతంగా విధులు నిర్వహించి, అంచలంచెలుగా హెడ్ కానిస్టేబుల్‌గా, ఎఎస్‌ఐగా ఉద్యోగోన్నతి పొంది, ప్రస్తుతం పాలకోడేరు పోలీస్‌స్టేషన్‌లో పని చేస్తున్నారు. ఆయనకు అవార్డు రావడం పట్ల పాలకోడేరు ఎస్ఐ నాళం శ్రీనివాసరావు, సహచర ఉద్యోగులు అభినందనలు తెలిపారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి - కాళ్ల

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందని జగన్‌కే దక్కుతుందని డిసిసిబి ఛైర్మన్, వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పివిఎల్.నరసింహరాజు అన్నారు. మండలంలోని జువ్వలపాలెంలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని రెండో రోజు గురువారం నిర్వహించారు. గడపగడపకూ వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకుంటూ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యులు పచ్చిగోళ్ల సోమేశ్వరరావు, ఎంపిపి పెన్మత్స విశ్వనాథరాజు, గ్రామ సర్పంచి మీసాల రమణ, ఉప సర్పంచి కఠారి లక్ష్మీపతిరాజు, ఎంపిటిసి సభ్యులు మీసాల శ్రీనివాస్, మండల కో-ఆప్షన్ సభ్యుడు బెనహర్, వ్యవసాయశాఖ సలహా మండలి ఛైర్మన్ రుద్రరాజు రామకృష్ణంరాజు, వైసిపి గ్రామ పార్టీ అధ్యక్షులు ముదుండి సురేష్‌రాజు, బొదనపు కన్నయ్య, అంగర యేసుబాబు పాల్గొన్నారు.

తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించాలి

పెనుమంట్ర : తడి, పొడి చెత్త విడిగా సేకరించుకోవాలని ఎంపిపి కర్రి వెంకటనారాయణరెడ్డి (వాసురెడ్డి) అన్నారు. జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడిఒ పి.పద్మజ ఆధ్వర్యంలో ప్రభుత్వం ద్వారా మంజూరు చేసిన ప్లాస్టిక్ చెత్త బుట్టలను పంచాయతీలకు గురువారం పంపిణీ చేశారు. ముగ్గురు వికలాంగులకు మూడు చక్రాల వాహనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కర్రి వెంకటనారాయణ రెడ్డి మాట్లాడారు. వికలాంగులైన ఆలమూరు చెందిన కొవ్వూరి శివకృష్ణారెడ్డి, మార్టేరుకు చెందిన కొవ్వూరి శ్రీనివాస్‌రెడ్డి, వెలగలేరుకు చెందిన పి.బాలగణేష్‌రెడ్డిలకు మూడు చక్రాల వాహనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ వెలగల వెంకటరమణ (మిస్సమ్మ), వైస్ ఎంపిపి వాసంశెట్టి కిరణ్, రెండో వైస్ ఎంపిపి ఈది అనిత, వైసిపి మండల కన్వీనర్ గూడూరి దేవేంద్రుడు, ఎఒ వి.పూర్ణబాబ్జి, మండల పరిషత్ అధికారులు పాల్గొన్నారు.

నేరాలు - ఘోరాలు

భార్యను హత్య చేసిన భర్త అరెస్టు

ప్రజాశక్తి - పెనుగొండ

మండలంలోని కొఠాలపర్రు గ్రామ అడ్డపుంతలో జరిగిన వివాహిత హత్య కేసులో నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. ఎస్‌పి రవిప్రకాష్, డిఎస్‌పి రవిమనోహర్ పెనుగొండ పోలీస్‌స్టేషన్‌లో గురువారం సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. కొఠాలపర్రుకు చెందిన వివాహిత నందినిని ఆమె భర్త రామ్‌ప్రసాద్ చాకుతో పొడిచి హత్య చేశాడని తెలిపారు. నందినిపై అనుమానంతో ఈ ఘాతుకానికి పాల్పడ్డాడని చెప్పారు. రామ్‌ప్రసాద్‌ను అదుపులోకి తీసుకుని హత్యకు ఉపయోగించిన ఆయుధాన్ని స్వాధీనం చేసుకున్నారు. కేసు దర్యాప్తునకు కృషి చేసిన పెనుగొండ సిఐ నాగేశ్వరరావును, ఎస్ఐ రమేష్‌ను, సిబ్బందిని ఎస్‌పి అభినందించారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
ఉద్యోగ అవకాశం
ఆఫీసు అసిస్టెంట్
ఏలూరు కేంద్రంగా పనిచేయుటకు కావలెను.
విద్యార్హత:
ఏదైనా డిగ్రీ/ఇంటర్ పూర్తిచేసి కంప్యూటర్‌పై అవగాహన కలిగి ఉండాలి.
అనుభవాన్ని బట్టి ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును.
యాడ్స్ డిజైనర్:
ఏలూరు కేంద్రంగా పనిచేయుటకు కావలెను.
విద్యార్హత: ఏదైనా డిగ్రీ/ఇంటర్ పూర్తి చేసి, తెలుగు, ఇంగ్లీషు టైపింగ్ వచ్చి పేజ్‌మేకర్/క్వార్క్ ఎక్స్‌ప్రెస్, ఫోటోషాప్‌లలో ప్రావీణ్యం ఉన్నవారికి ప్రాధాన్యత.
అనుభవాన్ని బట్టి ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును
ఆసక్తి గలవారు పూర్తి వివరాలతో బయోడేటాను మెయిల్ చేయండి
wgpraja@gmail.com
సంప్రదించాల్సిన నెంబర్లు 94900 99177, 94900 99186

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

నాడు-నేడు పనులు వారం రోజుల్లో పూర్తి చేయాలి

కలెక్టర్ ప్రశాంతి

ప్రజాశక్తి - కాళ్ల

పాఠశాలల్లో నాడు-నేడు పనులు వారం రోజుల్లో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు. మండలంలోని కోపల్లెలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాడు-నేడు పనులను ఆమె గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. అన్ని తరగతి గదులను, శానిటేషన్, పాఠశాల పరిసరాలను ఆమె పరిశీలించారు. సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అందుబాటులో ఉన్న నాడు -నేడు నిధులను సక్రమంగా వినియోగించి ప్రణాళికబద్ధంగా పనులను పూర్తి చేయాలన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో ఏ ఏ మార్పులు చేశారో, వాటి స్థానంలో ఏయే నిర్మాణాలు చేపట్టారో తెలిపేలా స్కూలు మొత్తానికి ప్లాన్ తయారుచేసి, వివరాలతో ప్రదర్శించాలన్నారు. ఆయా పాఠశాలల్లో డ్రెయినేజీలు, నీటి పారుదలకు ఆటంకం లేకుండా చూసుకోవాలన్నారు. ఎం బుక్‌లు సిద్ధం చేసుకోవాలని, పనులు పూర్తయిన పాఠశాలల బిల్లులు అప్‌లోడ్ చేసి, పూర్తిస్థాయిలో నివేదికలు సమర్పించాలని ఆమె ఆదేశించారు. మండలంలోని 15 పాఠశాలల్లో నాడు-నేడు పనులు పూర్తయ్యాయని, చిన్న చిన్న పనులతో 17 పాఠశాలలు మాత్రమే పెండింగ్ ఉన్నాయని ఎంఇఒ కనకరాజు జిల్లా కలెక్టర్‌కు వివరించారు. కలెక్టర్ స్పందిస్తూ మిగిలిన పనులు వారం రోజుల్లోగా పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. ఉపాధ్యాయుల ఫేషియల్ అటెండెన్స్, స్కూల్ డ్రాప్స్‌పై సమీక్షించారు. పిల్లల హాజరును మధ్యాహ్నం సమయంలో తనిఖీ చేయడంతో పాటు, చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టరు పి.ప్రశాంతి ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి ఆర్.వెంకట రమణ, తహశీల్దార్ టిఎ.కృష్ణారావు, ఎంఇఒ జి.కనకరాజు, నాడు- నేడు పనుల ఇంజినీరింగు శాఖ డిఇ వెంకటేశ్వర్లు, ఎఇ ఎం రమేష్, ప్రధానోపాధ్యాయురాలు కె.నిర్మలాదేవి, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

భీమవరం రూరల్ :నాడు-నేడులో మిగిలి ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టరు పి.ప్రశాంతి ఆదేశించారు. మండలంలోని చినఅమిరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాడు-నేడు పనులను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలల్లో మంజూరైన పనుల వివరాలను కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారిని అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీల్లో భాగంగా నాడు-నేడు పనులపై కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షించారు. మండలంలో మిగిలిన గ్రామాల పాఠశాలల ప్రగతిని ఆమె అడిగి తెలుసుకున్నారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి వేగవంతంగా పూర్తి చేసి, విద్యా బోధనకు ఏ ఇబ్బందులు లేకుండా చేయాలన్నారు. పరిసరాలను, మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. విద్యార్థులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని జిల్లా కలెక్టరు స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో జిల్లా విద్యాశాఖాధికారి ఆర్.వెంకటరమణ, తహశీల్దార్ వై.రవికుమార్, ఎంపిడిఒ వెంకటలక్ష్మి, నాడు-నేడు పనుల ఇంజినీరింగ్ శాఖ డిఇ వెంకటేశ్వర్లు, ఎఇ ఎం రమేష్, ఎంఇఒ వి.వెంకటేశ్వరరావు, ప్రధానోపాధ్యాయురాలు అనురాధ, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

కాళ్ల : కోపల్లె హైస్కూల్లో నాడు-నేడు పనులు పరిశీలిస్తున్న కలెక్టర్

అవినీతి నిర్మూలనకు కృషి చేయాలి

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ హెడ్ సంగీతకుమార్

ర్యాలీ చేస్తున్న బ్యాంకు సిబ్బంది

ప్రజాశక్తి - భీమవరం

సమాజంలో అవినీతి నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ హెడ్ పి.సంగీతకుమారి అన్నారు. విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భీమవరం ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. స్థానిక యూనియన్ బ్యాంక్ బ్రాంచ్ నుంచి అవగాహన ర్యాలీ ప్రారంభించి అల్లూరి సీతారామరాజు విగ్రహం వరకు నిర్వహించారు. జిల్లాలోని ప్రతి బ్రాంచ్‌లో గ్రామ సభలు, అవగాహన సదస్సులు, స్కూల్లో వ్యాస రచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రీజినల్ హెడ్ సంగీత కుమారి మాట్లాడుతూ ప్రతిఒక్కరూ అవినీతి నిర్మూలన గురించి అవగాహన కల్పించాలన్నారు. అప్పుడే దేశంలో అవినీతిని అరికట్టేందుకు దోహదం చేసినట్లు అవుతుందని తెలిపారు. రీజనల్ డిప్యూటీ హెడ్‌లు వెంకటేశ్వరరావు, దివాకర్, విజిలెన్స్ అధికారి రమేష్, చీఫ్ మేనేజర్లు, లీడ్ బ్యాంక్ డిస్ట్రిక్ మానేజర్ నాగేంద్రప్రసాద్, బ్యాంక్ మేనేజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఫిషర్‌మెన్ కళ్యాణమండపంగా ఫిష్ మార్కెట్

ప్రభుత్వ చీఫ్ విప్ ప్రసాదరాజు

ప్రజాశక్తి - నరసాపురం టౌన్

అధునాతన ఫిష్ మార్కెట్‌ను ఫిషర్‌మెన్ కళ్యాణ మండపంగా తీర్చిదిద్దుతామని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. పట్టణంలోని 12వ వార్డులో మత్స్యకారుల వ్యాపారాభివృద్ధికి ఉపయోగపడేలా 15 ఏళ్ల క్రితం రూ.90 లక్షలతో నిర్మించిన అధునాతన ఫిష్ మార్కెట్‌ను ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ, ఎంఎల్‌సి కవురు శ్రీనివాస్, మత్స్య కార సంఘం పెద్దలతో కలిసి గురువారం పరిశీలించారు. రూ.కోట్లతో నిర్మించిన ఫిష్ మార్కెట్ నిరూపయోగంగా ఉండటంతో ఫిషర్ మెన్ కమ్యూనిటీకి కళ్యాణ మండపానికి కేటాయించాలని మత్స్యకార సంఘం పెద్దలు కోరడంపై రాజ్యసభ సభ్యులు వెంకటరమణకు ప్రసాదరాజు వివరించారు. నిరుపయోగంగా ఉన్న భవనాన్ని కళ్యాణ మండపంగా తీర్చిదిద్దడం అభినందనీయమని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణ కొనియాడారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు వెంకటరమణకు ఫిష్ మార్కెట్ భవనం ప్రాంతాన్ని ఫిషర్‌మెన్ కళ్యాణ మండపంగా తీర్చిదిద్దడానికి అయ్యే ఖర్చులో తన వంతుగా రూ.50 లక్షలు నిధులు మంజూరు చేస్తానని ప్రసాదరాజుకు తెలిపారు. ఇది శుభ పరిణామమని, ఫిషర్‌మెన్ కమ్యూనిటీకి ప్రసాదరాజు పెద్దపీట వేయడమే కాకుండా అన్నివిధాలుగా అండగా ఉండటం విశేషం అన్నారు. ప్రసాదరాజు కోరికతో పాటు ఫిషర్‌మెన్ సామాజిక వర్గానికి తన వంతు సహాయ సహకారం అందించాలనే లక్ష్యంతో కళ్యాణ మండపంగా తీర్చిదిద్దడానికి తాను భాగస్వామి కావడం ఆనందంగా ఉందన్నారు. ఫిషర్ మెన్ పెద్దల విరాళం, మరికొన్ని నిధులు కోటి రూపాయాలతో ఫిషర్ మెన్ కళ్యాణ మండపాన్ని అందుబాటులోకి తీసుకొస్తానన్నారు. నియోజకవర్గంలో బలమైన సామాజిక వర్గం మత్స్యకారుల కళ్యాణ మండపాన్ని అత్యాధునిక వసతులతో ఎక్కడ లేనివిధంగా నిర్మించాలన్నదే తమ ధ్యేయమని ప్రసాదరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వెంకటరమణ, జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షులు అంద్రాజు చల్లారావు, జెడ్‌పిటిసి సభ్యులు తిరుమని బాబ్జి, మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ బి.పూర్ణచంద్రరావు, శంకర్, జయరాజు, మల్లాడి బుజ్జి, కర్రి ఏసుబాబు, గాడి నెహ్రూ, పిన్నమరాజు పృధ్వీరాజు, పొన్నమండ నాగేశ్వరరావు, మత్స్యకార సంఘం పెద్దలు పాల్గొన్నారు.

సమిష్టి కృషితో దోమల నివారణ

ప్రజాశక్తి - గణపవరం

సమిష్టి కృషితో దోమలను నివారించవచ్చని తాడేపల్లిగూడెం మలేరియా సబ్ యూనిట్ అధికారి వైవి.లక్షణరావు అన్నారు. గణపవరం రెండో సచివాలయం వద్ద స్థానికులకు దోమల నివారణపై జరిగిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. సదస్సుకు డాక్టర్లు పి.సంతోషనాయుడు, పి.కిరణ్మయి అధ్యక్షత వహించారు. లక్షణరావు మాట్లాడుతూ ఇళ్ల వద్ద అపరిశుభ్రత వాతావరణం వల్ల కలిగే అనారోగ్య పరిస్థితులను స్థానికులకు వివరించారు. లార్వాను గుర్తించడంపై అవగాహన కల్పించారు. వారానికి ఒకసారి డ్రైడే పాటించంటం ద్వారా వ్యాధులను అరికట్టవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్యాధికారి జాలాది విల్సన్‌బాబు, ఎంఎల్‌హెచ్ పి ఆశాజ్యోతి, ఆరోగ్య కార్యదర్శులు ఆర్.రమాదేవి. యేహన్, శ్రీనివాస్, వేణు, నల్లయ్య పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన ధర్మరాజు

ప్రజాశక్తి - గణపవరం

జనసేన పార్టీ ఉంగుటూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి పచ్చమట్ల ధర్మరాజు గురువారం గణపవరంలో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. స్థానిక నివాశివంగ శ్రీనివాసరావు కుమారుడు వంగా నరేంద్రభాను వివాహం సందర్భంగా వధూవరులను ఆయన ఆశీర్వదించారు.

బాధితులకు పరామర్శ

మండలంలో వాకపల్లి గ్రామాలకు చెందిన చవ్వాకుల సూర్యానారాయణ, భోగిరెడ్డి సురేష్ ఇటీవల ఓ ప్రమాదంలో గాయపడ్డారు. ధర్మరాజు వారి ఇళ్లకు వెళ్లి పరామర్శించారు. ఆయనతో పాటు జనసేన నాయకులు రఘు, తోట శ్రీను, వడ్లమూడి రాంబాబు, కిరారి గోవింద సుబ్బారావు పాల్గొన్నారు.

పిహెచ్‌సి భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి



పిహెచ్‌సి భవనాన్ని పరిశీలిస్తున్న డిఎంహెచ్‌ఒ మహేశ్వరరావు

ప్రజాశక్తి - పాలకొల్లు రూరల్

లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ మహేశ్వరరావు పరిశీలించారు. వీరితోపాటు భీమవరం ఆర్అండ్‌బి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎస్.లోకేశ్వరరావు కూడా ఉన్నారు. బిల్డింగ్ పనులు త్వరగా పూర్తిచేసి అప్పగించాలని కాంట్రాక్టర్‌ని జిల్లా వైద్యాధికారి కోరగా బిల్డింగ్ పనులు పూర్తయ్యాయని, వాటర్ సప్లై, కరెంట్ పనులు పూర్తి చేసి 15 రోజుల్లో బిల్డింగు అప్పగిస్తామని కాంట్రాక్టర్ ఎన్.వెంకట్‌రెడ్డి తెలిపారు. వీరితో పాటు పాలకొల్లు ఆర్అండ్‌బి డిఇ బి.వెంకటరమణ, ఎఇడిఎస్ఎన్.మూర్తి, వైద్యాధికారి డాక్టర్ అడ్డాల ప్రతాప్‌కుమార్, ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబు, సూపర్‌వైజర్ ఎస్‌కె అమలేశ్వరరావు పాల్గొన్నారు.

రాజ్యసభ సభ్యులు మోపిదేవి దృష్టికి ఆక్వా సమస్యలు

ప్రజాశక్తి - పాలకోడేరు

రాజ్యసభ సభ్యులు, మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణరావు దృష్టికి భీమవరం ప్రాంతంలో ఉన్న ఆక్వా రైతులు సమస్యలను గురువారం పలువురు రైతులు తీసుకెళ్లారు. భీమవరం వచ్చిన మోపిదేవి వెంకటరమణరావును పాలకోడేరు మండలంలోని వైసిపి నాయకులు పిన్నమరాజు పృధ్వీరాజు ఆధ్వర్యంలో పలువురు ఆక్వా రైతులు కలిసి ఆక్వా సాగులో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. విద్యుత్ రాయితీ అందరికీ సక్రమంగా అందేవిధంగా చర్యలు చేపట్టాలని, ఆక్వాజోన్ మరింత విస్తరించాలని, నష్టాల బాటలో ఉన్న ఆక్వా సాగు రైతులను ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని కోరారు. దీనిపై ఆయన స్పందించి మాట్లాడుతూ ఆక్వా రైతుల సమస్యలు పరిష్కార దిశగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. త్వరలోనే సిఎం జగన్ దృష్టికి సమస్యలు తీసుకెళ్లి పరిష్కారానికి కషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆక్వా రైతులు పిన్నమరాజు శ్రీనివాసరాజు, భూపతి రాజు లక్ష్మణ రాజు ఉన్నారు.

లబ్ధిదారులకు సిఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి - ఆచంట

ప్రజారోగ్యానికి సిఎం జగన్ పెద్దపీట వేశారని ఆచంట ఎంఎల్ఎ చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. ఇటీవల అనారోగ్యానికి గురైన కుటుంబాలకు సిఎం సహాయ నిధి చెక్కులను ఎంఎల్ఎ శ్రీరంగనాథరాజు పోడూరు మండలం తూర్పుపాలెంలోన ఆయన క్యాంపు కార్యాలయంలో గురువారం అందతించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు కొండంతా అండగా సిఎం సహాయ నిధి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. పేదవర్గాల అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడి పని చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి వైట్ల కిషోర్‌కుమార్, నాయకులు మట్టా ఆనంద్‌కుమార్, కోట వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ముత్యాలపల్లిలో యర్రం నాయుడు వర్ధంతి

ప్రజాశక్తి - మొగల్తూరు

కేంద్ర మాజీ మంత్రి కింజరపు యర్రన్నాయుడు వర్ధంతిని టిడిపి నాయకులు నిర్వహించారు. మండలంలోని ముత్యాలపల్లిలో టిడిపి నాయకులు యర్రన్నాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో నాగిడి రాంబాబు, కొల్లాటి బాలకృష్ణ, నాగేశ్వరరావు, మూలస్వామి, కోటేశ్వరరావు, పెంటయ్య, సాయి తాత, దొంగ శ్రీను, బంధన విజయకుమార్ పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం : తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కీర్తిశేషులు యర్రన్నాయుడు వర్ధంతిని పురస్కరించుకుని పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి తాడేపల్లిగూడెం పట్టణ మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ గొర్రెల శ్రీధర్ ఆధ్వర్యంలో చిన్నపిల్లలకు, అనాధ పిల్లలకు అన్నదానం నిర్వహించారు. తాడేపల్లిగూడెం కొండయ్య చెరువు వద్ద ఉన్న లార్డ్ ఆఫ్ లైఫ్ చిల్డ్రన్స్ హోమ్‌లో చిన్న పిల్లలకు, అనాధ పిల్లలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గొర్రెల శ్రీధర్, గొర్రెల యువసేన సభ్యులు పాల్గొన్నారు.

5న విఆర్‌ఒల సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం

పెనుమంట్ర : రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులకు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులకు ఈ నెల ఐదో తేదీన విజయవాడలోని గాంధీ నగర్‌లో ఉన్న ప్రెస్‌క్లబ్‌లో రాష్ట్ర కమిటీ సమావేశం ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్ర రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలనాయుడు గురు వారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో పలు అంశాలపై, జిల్లాలో పదవులు భర్తీ చేయడం గురించి, రాష్ట్ర కమిటీలో ఖాళీలైన పోస్టులను భర్తీ చేయడం గురించి చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ రాష్ట్ర కమిటీ సమావేశానికి తప్పనిసరిగా విధిగా రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు హాజరుకావాలని కోరారు.

మిద్దె తోటల పెంపకంపై శిక్షణ

ప్రజాశక్తి - ఉండి

మిద్దె తోటల పెంపకం ద్వారా అధిక ఆదాయాన్ని పొందవచ్చుని కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎన్.మల్లికార్జునరావు అన్నారు. ఉండి కృషి విజ్ఞాన కేంద్రంలో రైతులకు మిద్దె తోటల పెంపకంపై శిక్షణ తరగతులను గురువారం నిర్వహించారు. ఈ తరగతులను ఉద్దేశించి డాక్టర్ ఎన్.మల్లికార్జునరావు మాట్లాడుతూ మిద్దె తోటల పెంపకం ద్వారా అధిక ఆదాయాన్ని పొందడమే కాకుండా గృహ అవసరాలకు నాణ్యమైన కూరగాయలను ఆకుకూరలను ఉపయోగించుకోవచ్చని సూచించారు. అనంతరం శిక్షణ తరగతులకు హాజరైన వారికి కూరగాయల విత్తనాల కిట్స్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ ఎస్.డెబోరా మెస్సియానా, డాక్టర్ ఎ.శ్రీనివాసరావు, డాక్టర్ ఎ.రాజేష్, డాక్టర్ పి.వినయలక్ష్మి, బి.రజిత పాల్గొన్నారు.

4, 5 తేదీల్లో ఓటర్ల జాబితాపై అభ్యంతరాల స్వీకరణ

ప్రజాశక్తి - గణపవరం

ఉంగుటూరు నియోజకవర్గంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అన్ని పోలింగ్ స్టేషన్లో ఓటర్లు పేర్లు మార్పులు చేర్పులపై ఈ నెల నాలుగు, ఐదో తేదీల్లో నియోజకవర్గంలో పోలింగ్‌కేంద్రాల వద్ద ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు స్వీకరిస్తున్నట్లు గణపవరం తహశీల్దార్ పమ్మి లక్ష్మి గురువారం చెప్పారు. ఉదయం పది గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్‌బూత్‌ల వద్ద అధికారులు అందుబాటులో ఉంటారని చెప్పారు. ప్రజలు ఓటర్ జాబితాలో తమ పేరు ఉన్నది లేనిది పరిశీలించుకోవాలని చెప్పారు.

NAME CHANGE

నా యొక్క పాత పేరు కాళిదాసు నిర్మల, తండ్రి: కాళిదాసు రవి ది. 11-11-2016న ఇస్లాం మతం తీసుకుని పేరు మార్చుకున్నది. పేరు మార్చుకున్న పేరు SHAIK NASEEMA, W/o. Shaik Subhan. ఇక నుండి **SHAIK NASEEMA** గా పిలువబడుతుంది.

SHAIK NASEEMA
Door No. 26-2-30
Ashok Nagar, Venkataraopeta
Eluru Dist.,

CHANGE OF NAME

I BEVARA MURALI S/O. BEVARA YERRAYA D.NO. 17-2-14/3, SIVALYAM STREET RUSTUMBADA, NARASAPURAM -534275, W.G.DT. A.P. HAVE CHANGED MY NAME FROM BEVARA MURALIDHAR (OLD NAME) TO BEVARA MURALI (NEW NAME) HENCE AFTER ALL MY DOCUMENTS AND CORRESPONDENCE WILL BE CONTINUE WITH MY NEW NAME BEVARA MURALI.

In the Court of the Hon'ble Principal District Judge at Eluru, W.G.Dist.
M.V.O.P. No. 412/23

Between:
Battula Sunil Kumar ...*Petitioner*
AND
Kondeti Praveen and anothers ...*Respondents*

R-2: G.Narasimha Swamy, S/o. Rambabu, Owner of Motor Cycle bearing No. AP 37 BL 5390, R/o. H/No. 4-165/B, Venkatayyapalem, Achanta Vemavaram Village, Achanta Mandal, W.G.Dist.,

మీరు పై తెలిపిన M.V.O.P 412/23 లో పై తెలిపిన 2వ ప్రతివాది అయివున్నారు. మీకు ఎన్నిసార్లు సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. పై తెలిపిన Principal Dist. Judge, Eluru వారి కోర్టు వారి యొక్క ఉత్తరువు ప్రకారం మీరు **నవంబర్ 15వ తేదీన 2023వ సం॥రం ఉదయం గం॥ 10.30 ని॥లకు** హాజరు కావలెను. లేని ఎడల సదరు విషయమై మీకు పరోక్షముగా విచారించి తీర్మానము చేయుదురని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది: 15-11-2023

YELETI MANOHARAM, Advocate
Eluru, Cell: 9849234161

In the Court of the Hon'ble Principal District Judge at Eluru, W.G.Dist.
M.V.O.P. No. 413/23

Between:
Battula Durgamma and others ...*Petitioners*
AND
Kondeti Praveen and anothers ...*Respondents*

R-2: G.Narasimha Swamy, S/o. Rambabu, Owner of Motor Cycle bearing No. AP 37 BL 5390, R/o. H/No. 4-165/B, Venkatayyapalem, Achanta Vemavaram Village, Achanta Mandal, W.G.Dist.,

మీరు పై తెలిపిన M.V.O.P 413/23 లో పై తెలిపిన 2వ ప్రతివాది అయివున్నారు. మీకు ఎన్నిసార్లు సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. పై తెలిపిన Principal Dist. Judge, Eluru వారి కోర్టు వారి యొక్క ఉత్తరువు ప్రకారం మీరు **నవంబర్ 15వ తేదీన 2023వ సం॥రం ఉదయం గం॥ 10.30 ని॥లకు** హాజరు కావలెను. లేని ఎడల సదరు విషయమై మీకు పరోక్షముగా విచారించి తీర్మానము చేయుదురని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది: 15-11-2023

YELETI MANOHARAM, Advocate
Eluru, Cell: 9849234161

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. 28/2021 in O.S. 289/2012

Between:
శ్రీ భీమేశ్వరస్వామి వారి దేవస్థానం, పెదనింద్రకొలను, Rep. by its E.O. *-పిటీషనరు/వాది/DHR*
AND
పసుపులేటి భీమశంకరం, S/o. వెంకటరత్నం, డో.నెం. 2-86, పెదనింద్రకొలను (V), నిడమర్రు (M), ఏలూరు జిల్లా.
-రెస్పాండెంటు/ప్రతివాది/JDR

పై నెంబరు E.P. గ్రంధం వాది/DHR తమకు రావలసిన డిక్రీ బాకీ వసూలు మీపైన తెచ్చి మీకు U/Order 21, Rule 22 CPC ప్రకారం కోర్టు నుండి ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించిననూ మీరు ఉద్దేశ్యపూర్వకంగా నోటీసులు తీసుకొనకుండా Avoid చేయుచున్నందున మీకు నోటీసులు Substitute Service ద్వారా అమలు చేయుటకు శ్రీ కోర్టు వారు ఉత్తర్వులు యిచ్చి పై నెంబరు E.P. 28/2021 ది. 14-11-2023వ తేదీకి వాయిదా వేసియున్నారు.

కావున మీరు **ది. 14-11-2023వ తేదీన పైన తెల్పిన శ్రీ కోర్టు వారి ఎదుట ఉదయం 10.30 ని॥ల** లగాయితు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై పై నెంబరు E.P. గ్రంథంలో మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల పై నెంబరు E.P. గ్రంధం మీ పరోక్షమున తీర్మానించబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

పి.వి.వి.సత్యనారాయణ
అడ్వకేట్, తాడేపల్లిగూడెం
సెల్:9346913014
తాడేపల్లిగూడెం
28-10-2023

MUNICIPAL CORPORATION, ELURU
TENDER NOTICE No: 248/GEN/2023-24, Dated:02-11-2023

The Commissioner, Municipal Corporation, Eluru inviting tenders from the interested, eligible Contractors for **"Supply of 3 No of Hire Car to the Officials in Eluru Municipal Corporation"** with an amount of Rs. **12.60** Lakhs.

Last date for receipt of application towards tender schedule is 15-11-2023. Last date of receipt of tenders is 16-11-2023. Further details can be known from this office detailed tender notice or contact Commissioner, Municipal Corporation, Eluru, West Godavari District (Phone/ Fax: 08812-232101).

Sd/- **COMMISSIONER**
MUNICIPAL CORPORATION, ELURU